జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 4-11-2025 పేజీలు : 10



# రైతు సౌలభ్యం కోసం మూడు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్ పిలుపు

**వేములవాడ, నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** రైతుల సౌకర్యార్థం వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి, అర్బన్ మండలం సంకేపల్లి,కోనరావుపేట మండలం సుద్దాల గ్రామాల్లో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ "రైతులు పండించిన పత్తిని సీసీఐ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఒక క్వింటాల్ పత్తికి రూ.8,110 మద్దతు ధరను కల్పించింది.

మిగతా 5లో...

### చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

# పారదర్శకంగా నిర్వహించాలి

- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి

-నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి

-మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), నవంబర్ 03:** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

మిగతా 7లో...



# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ప్రజావాణికి 149 దరఖాస్తులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ -03 (ప్రజాజ్యోతి):** ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

4 లో..

## జూబ్లీహిల్స్ ప్రచారంలో ముస్తాబాద్ బిఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్: నవంబర్ 3( ప్రజా జ్యోతి ): జూబ్లీహిల్స్ బైఎలక్షన్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ ప్రచారంలో భాగంగా సోమవారంనాడు మద్దతుగా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ,రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు,అక్క రాజు శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు ఇంటింటికి వెళుతూ గెలుపే లక్ష్యంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ గత పది సంవత్సరాలు కేసీఆర్ చేసిన అనేక సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రసారం కొనసాగిస్తున్నారు, బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లు ను కోరారు.



## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ.. వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, నవంబర్ 03,ప్రజాజ్యోతి:భార్య,భర్తలు ఇరువురు కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందగా భార్య కు తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం కరీంనగర్ నగునూర్ లో చోటు చేసుకుంది,కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంనగునూరుగ్రామానికిచెందిన తాటికొండ కొమురయ్య(55),అతని భార్య తాటికొండ నరసవ్వలు కలిసి తన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై కరీంనగర్ నుండి నగునూరుకు వెళుతుండగా ఎదురుగా చొప్పదండి వైపు నుండి వస్తున్న లారీ నంబర్ టీఎస్ 02 యుఏ 8496 ఢీ కొట్టింది,దీంతో వాహనంపై ఉన్న ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి,108 వాహనంలో వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తాటికొండ కొమురయ్య సోమవారం మృతి చెందాడు,మృతుని అన్న కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవరు చింతల రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



## జూబ్లీహిల్స్ బైపోల్లో వీర్నపల్లి వాసుల ప్రచారం



వీర్నపల్లి నవంబర్ 3 (ప్రజా జ్యోతి): వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత శ్రీనివాస్ గౌడ్ వీర్నపల్లి మాజీ సర్పంచ్ పార్టీ దినకర్, బాబాయి చెరువు తండా చెందిన మాజీ సర్పంచ్ భూక్య సంతోష్ ,మాజీ సర్పంచ్ జోగు కాంతయ్య, హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఇల్లు ధ్వంసం

ముస్తాబాద్: నవంబర్3( ప్రజాజ్యోతి ) :ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో దొనకుల భూదయ్య తండ్రి ఎల్లయ్య గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో నిత్యవసర వస్తువులు బట్టలు విలువైన భూమి కాగితాలు చదువుకున్న సర్టిఫికెట్లు కొంతమేర నగదు కాలిపోయయని బాధితురాలు తెలిపారు,అదేవిధంగా ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నది కావున కాంగ్రెస్ ప్రభుత్వ తరపున బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కోరారు.



# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

**-అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు-పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**-రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



కోనరావుపేట: నవంబర్.3(ప్రజా జ్యోతి): రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు.జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులుకలుగకుండా కొనుగోళ్ల చేయాలని సూచించారు.ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. లికపాస్ కిసాన్‌లిలో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి మాజీ సర్పంచులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్, వరలక్ష్మీ, ఎంపీడీఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు), నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 369 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇళ్ల వివరాలు, చనిపోయిన జంతువుల వివరాలు ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖలను ఆదేశించారు.తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ఆవరణలను శుభ్రం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

# ఘనంగా గోమాత పూజోత్సవం

కరీంనగర్ టౌన్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): నగరంలోని సాయినగర్‌లో గోరక్ష విభాగం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గోమాత పూజోత్సవం నిర్వహించారు. భక్తి, భావభరిత వాతావరణంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోమాత విశిష్టత గురించి మాట్లాడిన వక్తలు, గోమాత మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా, జీవనాధారమైన దైవరూపిణిగా పూజింపబడుతున్నదని పేర్కొన్నారు. గోమాత పాలు, పంచగవ్యాలు మానవ శరీర ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక శ్రేయస్సుకూ ఎంతో మేలుచేస్తాయని తెలిపారు. గోరక్షణ ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు.కార్యక్రమంలో గోరక్ష ప్రాంత టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి , జిల్లా కార్యదర్శి , ఆదిమూలం విద్యాసాగర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ రాజు , అలాగే కాలనీవాసులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

**- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి**

**-మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి**

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 03( ప్రజాజ్యోతి):** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి** హాజరయ్యారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు



ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మత్స్యశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల క్రమశిక్షణ అభివృద్ధికి ఉపాధ్యాయులే మూలం



**చొప్పదండి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు గుండు పుష్పలత ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్మన్ మహేష్, మాజీ జెడ్పిటిసి సాంబయ్య, ఎంఈఓ మోహన్, హెచ్ఎం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణకు, అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు ఉపాధ్యాయులే మూలమని అన్నారు. ఉపాధ్యాయురాలు పుష్పలత పుస్తక పఠనం తో సహనం అలవడి విద్యార్థులను తీర్చిదిద్దారని అభినందించారు. అనంతరం విద్యార్థులకు రూ.30,000 విలువచేసే షూలనుపంపిణీచేశారు.కార్యక్రమంలోపాఠశాలఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జలీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు



**కరీంనగర్ టౌన్, నవంబర్ 3( ప్రజాజ్యోతి):** జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో లయన్స్ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, సామాజిక అవగాహన మరియు దేశభక్తి భావాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువతలో సృజనాత్మకతను ప్రోత్సహించే లయన్స్ క్లబ్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కరీంనగర్ అధ్యక్షులు లయన్ ముక్క శరత్ కృష్ణ , సెక్రటరీ లయన్ కృష్ణ కాంత్ , ట్రెజరర్ లయన్ బట్టు వినోద్, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ సింగరాజు , జిల్లా గ్రంథాలయ సెక్రటరీ సరిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎస్సీ మైనార్టీ విభాగం కృషి

**సుల్తానాబాద్, నవంబర్ 3(ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తామని పెద్దపల్లి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాదులో జరిగిన సన్నాక సమావేశంలో నవీన్ యాదవ్ సతీమణి వర్ష తో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రచారంలో తీసుకోవాల్సిన వివిధ అంశములపై చర్చించారు.



# వేములవాడలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణ మండపం “గడప పూజ”

**నిర్మాణ భవనం ముఖద్వారం దాత జుట్టు వెంకట్ రెడ్డికి ఘన సన్మానం - కృతజ్ఞతలు**



**వేములవాడ, నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన కళ్యాణ మండపం భవనానికి నూతన గడప పూజా కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్నూరు కాపు కళ్యాణ మండపం భవన నిర్మాణానికి ముఖద్వారం దాత,వేంకటేశ్వర సా మిల్ అండ్ టింబర్ డిపో అధినేత జుట్టు వెంకటరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య,కార్యవర్గ సభ్యులు కలిసి జుట్టు వెంకటరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘం తరపున ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేశారు.గడప పూజా కార్యక్రమంలో మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి శుభాశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు నామాల పోశెట్టి,బింగి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, ఉపాధ్యక్షులు మద్రిపల్లి మల్లేశం,ఉప్పుల దేవరాజ్,వరి లక్ష్మీనారాయణ,ఆకుల శ్రీనివాస్,నామాల శేఖర్, కోశాధికారి రామతీర్థపు వేంకటేశ్వర్లు,సంయుక్త కార్యదర్శి జయవరపు శ్రీధర్, కార్యదర్శులు చిలుక దేవరాజు, ఇప్పపూల వినోద్, బుట్టి రమేష్, రైకనపాట అంజయ్య, జాయింట్ సెక్రటరీ బోనాల శివ,మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్,చేకుర్తి నవీన్ లతో పాటుగా గౌరవ ముఖ్య అతిథులుగా నామాల రాజేశం,చిలుక రమేష్, వారాల దేవయ్య,నామాల లక్ష్మీరాజం,రామతీర్థపు రాజు, బింగి మహేష్,కోయినేని శ్రీనివాస్,కోలా రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

-రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి

-ఈ నెల 20వ తేదీ నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి

-మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 03:(ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల్లో చేప పిల్లల విడుదల పారదర్శకంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.మత్స్య శాఖపై రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.ఈ నవంబర్ 20వ తేదీ నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు.టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల, సరఫరాదారుల, రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు చేపల పంపిణీ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీ వరకు చేప పిల్లల విడుదల కార్యక్రమం పూర్తి చేస్తామని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల అధికారి కిశోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీపీఓ శర్పుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, (ప్రజా జ్యోతి), నవంబర్03:** మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి కూడలవద్ద విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. బాల్యవివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని జిల్లా జడ్జి (డీఎల్ఎస్ఏ) స్వప్నరాణి అన్నారు. బాల్యవివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ అమ్మాయి వయస్సు 18సంవత్సరాలు నిండకముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక, శారీరక, ఆర్థిక, అనర్థాలు వివరించారు. ఆడపిల్ల పుట్టడం, బ్రతకడం, ఎదగడం, చదవడం దానియొక్క నినాదాన్ని పిల్లల చేత ప్రతిజ్ఞ, హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, అకౌంటెంట్ సమత, సఖి సిపి స్వప్న, ఐసిపిఎస్ (పిఓఎస్ఐ) కనకరాజు, సిబ్బంది, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి


-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ప్రజావాణికి 149 దరఖాస్తులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ -03 (ప్రజాజ్యోతి):** ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 58, డీఆర్డీఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీఏహెచ్ఓ, డీ ఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో అదనపు తహసిల్దార్ కు వినతిపత్రం




**సుల్తానాబాద్, నవంబర్ 3(ప్రజా జ్యోతి):** బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ ఆరేపల్లిజై కార్ బాబు, మాతంగి రేవంత్, పొన్నం చంద్రయ్య గౌడ్, న్యాతరి శ్రీనివాస్, క్యాదాసి రమేష్ సంకెనపల్లి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు 42% విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో 9వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసి, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించాలన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం, 20వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన, 9200 కోట్లలో కేవలం, 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. విద్యా ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం 40,000 కోట్లు తక్షణమే ఖర్చు చేసి, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని కోరారు. అన్ని నామినేటెడ్, కమిషన్ బోర్డులలో, సలహా మండలలో 90% బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని మాతంగి రేవంత్, ఆరేపల్లి జైకర్ బాబు, న్యా తరి శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య గౌడ్, సంకెనపల్లి లక్ష్మయ్య,క్యాదాసి రమేష్ డిమాండ్ చేశారు.

# క్షేత్ర పర్యటనలో సెయింట్ జార్జ్ విద్యార్థులు



**కరీంనగర్ టౌన్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):** కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతున్న 8, 9వ తరగతి విద్యార్థులు జీవశాస్త్రం లోని పాఠ్యాంశాలలో భాగంగా మనుషుల యొక్క అవయవాలు వాటి ప్రాముఖ్యత విశిష్టతను తెలుసుకొనుటకు కరీంనగర్లోని చల్మెడ మెడికల్ సైన్స్ కాలేజ్ ని సందర్శించి అవయవాలను వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠన ద్వారాతెలుసుకునేదానికన్నా ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడానికి ఈ క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# సమాధులకు కేటాయించిన భూమికి హద్దులు చూపించి రక్షణ కల్పించాలి

**మంథని, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):**
గతంలో ప్రభుత్వం క్రిస్టియన్ సమాధుల కు కేటాయించిన మంథని శివారు 314 సర్వే నెంబర్ లోని 34 గుంటల భూమికి హద్దులు చూపించి రక్షణ కల్పించాలని మంథని నియోజకవర్గ పాస్టర్స్ సహవాసం కార్యదర్శి కె. అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ సమాధులకు కేటాయించిన భూమిపై ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను ఆయన ఖండించారు. ఆ పోస్టుల్లో క్రిస్టియన్ల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ చేసిన వ్యక్తి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం వెళ్తామన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తికి క్రైస్తవ మత పెద్దగా ఉంటూ ఎంతో ఉన్నతమైన వృత్తిని అడ్డం పెట్టుకొని వత్తాసు పలకడం దౌర్భాగ్యం అన్నారు. గొర్రె తోలు కప్పుకున్న తోడేలు లాగా వ్యవహరించే అతన్ని క్రైస్తవ సంఘానికి దూరం పెట్టాలని క్రైస్తవ




సమాజాన్ని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు ఐ. డేవిడ్, ఉపాధ్యక్షులు ఎస్. జయరాజ్, సహాయ కార్యదర్శి పి. జోషి, కోశాధికారి ఏ. దైవ కృపాకర్, సభ్యులు ఎం. నవీన్, సిహెచ్ సుదర్శన్, కె జోసఫ్, వి. డేవిడ్, ఎల్. ప్రభాకర్ రాజు,ఎం. జాకర్యా, జె. రాజకుమార్ లు పాల్గొన్నారు.

# అన్నదాత ఆగ్రహం తాసిల్దార్ ఆఫీస్ ముందు వడ్ల లారీ తో ధర్నా

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 3( ప్రజా జ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు గత ఐదు రోజులు గా వడ్లు కొనుగోలు చేయడం లేదు లారీ లోడు తీసుకొని మండల తాసిల్దార్ ఆఫీస్ నిలిపి నిరసన వ్యక్తం చేసిన రైతులు వారు రోడ్డుపై బైఠాయించి వడ్లు కొనుగోలు చేయాలని నినాదాలు చేశారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు .ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి శ్రీ రాజరాజేశ్వర రైస్మిల్ లో గత ఐదు రోజులుగా ధాన్యాన్ని అక్కడే ఉంచారుదిగుమతి చేసుకోవడం కొరకు వెయ్యి బస్తాలకు 15 క్వింటాళ్ల కట్ చేస్తామని చెప్పడంతో రైతులు తీవ్ర ఆగ్రహంతో లారీలోడును తాసిల్దార్ ఆఫీస్ ముందు అడ్డంగా పెట్టి హైవేరోడ్డుపైన నిలిపి నిరసన వ్యక్తం చేశారు .ప్రభుత్వం స్పందించి వడ్ల కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికి మండల బిజెపి పార్టీ నాయకులు రేపాక రామచంద్రారెడ్డి ,పొన్నాల తిరుపతిరెడ్డి ,సంజీవరెడ్డి రైతులకు మద్దతు ధర్నాకు దిగారు. జిల్లా సివిల్ సప్లై అధికారి సమాచారం అందుకొని



ఎల్లారెడ్డిపేట చేరుకున్నారు రైతులు చేస్తున్న ధర్నాను సర్ది చెప్పే ప్రయత్నం చేయగా వారిని బిజెపి నాయకులు వారిపై అసహనం వ్యక్తం చేశారు. శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్ పై నోటీసులు జారీ చేయాలని వారికి వడ్లు పంపవద్దని సప్లై సివిల్ సప్లై అధికారి ఆదేశాలు జరిచేశారు .ఈ కార్యక్రమంలో గంటే దేవయ్య ,మేడిశెట్టి మల్లయ్య ,నోముల ఆది రెడ్డి, చెందిన ధాన్యమని రైతులు తెలిపారు.

# రైతు సౌలభ్యం కోసం మూడు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**– రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**– ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్ పిలుపు**



**వేములవాడ, నవంబర్ 03 (ప్రజా జ్యోతి):**
రైతుల సౌకర్యార్థం వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి, అర్బన్ మండలం సంకేపల్లి,కోనరావుపేట మండలం సుద్దాల గ్రామాల్లో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ "రైతులు పండించిన పత్తిని సీసీఐ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఒక క్వింటాల్ పత్తికి రూ.8,110 మద్దతు ధరను కల్పించింది. రైతులకు అందుబాటులో ఉండేలా వేములవాడ నియోజకవర్గంలో మూడు సీసీఐ కేంద్రాలను ప్రారంభించాం," అన్నారు. "మన ప్రాంతంలో నల్లరేగడి భూములు ఎక్కువగా ఉండటంతో రైతులు పత్తిని ఎక్కువగా పండిస్తారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించి ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించడం జరిగింది," అని తెలిపారు. "ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ అందజేసింది, పంటలకు మద్దతు ధర కల్పించింది. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం," అన్నారు. "మన ప్రాంతంలోని రైతులకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందజేస్తున్నాం. అదే విధంగా రాజన్న ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నాం. రైతులు సీసీఐ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి," అని విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.



# మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతి పత్రం

**కరీంనగర్ టౌన్, నవంబర్ 3( ప్రజాజ్యోతి):** ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద గల మహాత్మ జ్యోతిభాపూలే విగ్రహానికి బి సి యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసి పెద్ది శ్రీధర్ రాజ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ లు మాట్లాడుతూ వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గోమాత పూజోత్సవం

**కరీంనగర్ టౌన్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):**
నగరంలోని సాయినగర్‌లో గోరక్ష విభాగం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గోమాత పూజోత్సవం నిర్వహించారు. భక్తి, భావభరిత వాతావరణంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోమాత విశిష్టత గురించి మాట్లాడిన వక్తలు, గోమాత మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా, జీవనాధారమైన దైవరూపిణిగా పూజింపబడుతున్నదని పేర్కొన్నారు. గోమాత పాలు, పంచగవ్యాలు మానవ శరీర ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక శ్రేయస్సుకూ ఎంతో మేలుచేస్తాయని తెలిపారు. గోరక్షణ ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో గోరక్ష ప్రాంత టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి , జిల్లా కార్యదర్శి , ఆదిమూలం విద్యాసాగర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ రాజు , అలాగే కాలనీవాసులు పాల్గొన్నారు.

# మా ఇంటిపై నుండి విద్యుత్ లైన్ మార్చండి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 3 (ప్రజా జ్యోతి ):** మా ఇంటి పై ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ ఒక్కసారి గా షార్ట్ సర్క్యూట్ అయి ఇండ్లపై పడగా ఆ సమయంలో ఎవరు బయట లేకపోవడం వల్ల ప్రాణా నష్టం జరగలేదని కర్రోళ్ల రేణుక, కర్రోళ్ల మౌనిక లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదివరకే చాలాసార్లు అధికారులకువిన్నవించుకున్న పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మా ఇండ్ల పైనున్న 11 కె.వి విద్యుత్ లైను ఇతర ప్లేస్‌కుమార్చాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో విన్నవించుకున్నారు.



# ఓసీపీ-2 బ్యాక్‌వాటర్‌తో నష్టపోయిన పంట పొలాలను పరిశీలన

**- నష్ట నివారణ చర్యలకు అధికారుల చొరవ**

**రామగిరి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం ఆదివారం పేట గ్రామ రైతులకు చెందిన లద్నాపూర్ శివారులోనీ పంట పొలాలు ఆర్జీ–3 డివిజన్ ఓసిపి–2 ప్రాజెక్ట్ నుంచి వచ్చిన బ్యాక్‌వాటర్‌తో నీట మునిగి పెద్ద ఎత్తున పంట పొలాలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ పరిస్థితిని గమనించిన స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైదం వరప్రసాద్ గ్రామ రైతులతో కలిసి మంగళవారం నష్టపరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రామగిరి రెవెన్యూ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్ కు వినతిపత్రం అందజేశారు. రైతుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ సూచనలతో బాధ్యత వహిస్తున్న జీఎం సి.హెచ్. వెంకటరమణను సైతం కలిసి పరిస్థితిని వివరించారు. రైతుల సమస్యలను సకాలంలో పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన జీఎం వెంకటరమణ రెండు జేసీబీ లను ఏర్పాటు చేసి, 24 గంటల లోపు నీటిని పూర్తిగా తొలగించాలని సింగరేణి అధికారులకు సూచనలు జారీ చేశారు. బ్యాక్‌వాటర్ వల్ల పంటలు నష్టపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, రైతుల పంట పొలాలను కాపాడాలని స్పష్టంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తారం పీఏసీఎస్ ఉపాధ్యక్షులు ఎలువక కొమురయ్య, నాయకులు మెండే ఓదెలు, మైదం సుధాకర్, నాంసాని కుమార్, చిప్ప చంద్రయ్య, ఇల్లందుల సంజీవ్, ఎలువక రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలపై ఎస్. ఎఫ్.ఐ.వినతి - విప్ ఆది శ్రీనివాస్ సానుకూల స్పందన

**ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి : మల్లారపు ప్రశాంత్**



**వేములవాడ, నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ "గత ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2023%-%24 నుంచి 2025%-%26 విద్యాసంవత్సరాల వరకు సుమారు రూ.6,300 కోట్లు, గత ప్రభుత్వ కాలంలో రూ.4,100 కోట్లు ు మొత్తం రూ.10,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.1,200 కోట్లలో కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేసింది. మిగతా మొత్తాన్ని తక్షణమే చెల్లించాలనిమేముడిమాండ్‌చేస్తున్నాం,"అనిపేర్కొన్నారు."విద్యార్థులు స్వయంగా ఫీజులు చెల్లిస్తూ హాస్టల్ ఖర్చులు కూడా భరించాల్సి వస్తోంది. ప్రైవేట్ యాజమాన్యాలు కూడా ఈ కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని," ప్రశాంత్ తెలిపారు.ఎమ్మెల్యే,విప్ ఆది శ్రీనివాస్ విద్యార్థి నాయకుల అభ్యర్థనను సానుకూలంగా స్వీకరించి, పెండింగ్ బకాయిల విడుదలకోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కదారి శివ, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్-03:-** బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి తెలిపారు.జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి చౌరస్తాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు.ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్ల ల చేత ప్రతిజ్ఞ చేయించారు. హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, అకౌంటెంట్ సమత, సఖి సిపి స్వప్న, ఐసిపిఎస్ (పిఓఎస్ఐ) కనకరాజు మరియు సిబ్బంది,నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,పోలీస్ సిబ్బంది మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-విద్యా ప్రమాణాల పెంపుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-03:-** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివే పిల్లలల్లో కనీసం 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా ప్రమాణాల పెంపు పై సుల్తానాబాద్ ,ముత్తారం, జూలపల్లి , ధర్మారం ఎలిగేడు, కమాన్ పూర్ మండలాలకు సంబంధించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో కనీసం 90% విద్యా సంవత్సరం ముగిసే నాటికి విద్యా ప్రమాణాలు కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక తరగతులలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు కనీసం అర గంట సమయం తెలుగు, ఇంగ్లీష పట్టణం స్కిల్స్ పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. పిల్లలకు చదవడం అలవాటు అయ్యే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ఎలా చదవాలి అనే అంశాన్ని పిల్లలకు వివరించాలని, పాఠశాలల్లో గోడల పై ప్రతిరోజు ఒక కొత్త పదం రాసి పిల్లలకు నేర్పుతూ వారి వొకాబులరీ పెంచాలని అన్నారు. పిల్లలు కనీస విద్యా ప్రమాణాల పెంపు పట్ల పాఠశాలలు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు నెల వారి లక్ష్యాలు నిర్దేశించుకొని పని చేయాలని అన్నారు. లెక్కలకు సంబంధించి పిల్లలకు మల్టిప్లికేషన్, డివిజన్ రావడం లేదని , దీనిపై ఉపాధ్యాయులు దృష్టి సారించి పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పాలని అన్నారు. ప్రతి పాఠశాల రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించుకుంటూ వాటి పురోగతిని రివ్యూ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పాఠశాలల హెడ్ మాస్టర్ లు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 3( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంగడి బజార్లో గల శ్రీ వేణుగోపాలస్వామి కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎదుట గల అశ్వ వాహనం పైన ప్రభుత్వ పాఠశాల ముందు నుంచి చిన్న వాహనం పై శ్రీ రుక్మిణి సత్యభామ శ్రీ వేణుగోపాలస్వామి గోదాదేవి ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు మహిళలు మేళ తాళాలతో భజనలు చేస్తూ స్వామి వారిని ఊరేగింపుగా గ్రామ ప్రజల దర్శనార్థం ఉంచారు .ఘనంగా ఎదురుకోలు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు గుండం సుధాకర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ ఆచార్యులు వేణుగోపాల చార్యులు నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జి సత్యనారాయణ స్వామి మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, చిట్యాల కృష్ణమూర్తి గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ స్వామి జి అభినయ్ స్వామివారి కల్యాణానికి భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

# ఏఐ ల్యాబ్ ద్వారా పిల్లల విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రంగాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-03:-** ఏఐ ల్యాబ్ ద్వారా పిల్లల విద్యా ప్రమాణాలు పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాలల్లో 3 నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. ఏఐ సాంకేతికతను వినియోగించుకుంటూ తరగతి గదిలో సీ గ్రేడ్ పిల్లలకు ఆంగ్లం , తెలుగు, గణితం సులభంగా నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ టూల్స్ వినియోగం వల పిల్లలలో వచ్చిన ఇంప్రూవ్మెంట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట టీచర్ స్నేహ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మోహన్ చారి



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,(ప్రజా జ్యోతి), నవంబర్03:** తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బెజ్జంకి మోహన్ చారి నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని సోమవారం జిల్లా అధ్యక్షుడు కట్ట రాజనందంచారి అందించారు. ఈ సందర్భంగా మోహన్ చారి మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్ చారి, చొల్లేటి కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు కట్ట రాజనందంచారి, ప్రధాన కార్యదర్శి నాగులమల్యల కుమారస్వామి, నాగవల్లి శ్రీమన్నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తామని మోహన్ తెలిపారు.

# రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**





రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...ఉంటుందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. సోమవారంజూలపల్లి మండలం పెద్దాపూర్,తెలుకుంట గ్రామాల్లో సింగిల్ విండో,ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో , అధికారులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జుబ్లీహిల్స్ ఉపఎన్నికల వ్యూహంపై మంత్రులు,ఎమ్మెల్యేలతో ఆది శ్రీనివాస్ చర్చలు




**వేములవాడ,నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** జుబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ నేతృత్వంలో నియమించిన డివిజన్ ఇంచార్జీలతో సోమవారం గాంధీభవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా ఈ సమావేశంలో పాల్గొని ఉప ఎన్నికల వ్యూహరచనపై నాయకులతో చర్చించారు.

# అయ్యప్ప దేవుడా. ప్రజలను చల్లగా చూడు

**ఎమ్మెల్యే. చింతకుంట విజయ రమణారావు**

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 3. (ప్రజా జ్యోతి):**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. పాండవుల గుట్టపై. నూతనంగా నిర్మించిన. అయ్యప్ప. విగ్రహ కార్యక్రమానికి. ఆయన ముఖ్య అతిథులుగా హాజరై. ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయనను అయ్యప్ప భక్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. చుట్టు ప్రక్కల ఒకల ప్రజలు. అయ్యప్ప భక్తులు. మాజీ ప్రజా ప్రతినిధులు. పాల్గొని. ప్రత్యేక పూజలు చేపట్టారు.



# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

**- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి**

**-నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి**

**-మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), నవంబర్ 03:** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాబోయే శనివారం నాటికి చేప పిల్లల సరఫరా దారులను గుర్తించి నిర్దిష్ట గడువులోగా నీటి వనరులలో చేప పిల్లల విడుదలకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య లక్కీడ్రా లో విజేతగా జీ.వర్షిణి

**-ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని**




**ధర్మారం,నవంబర్ 3(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని జీ.వర్షిణి కరీంనగర్ శ్రీ చైతన్య విద్య సంస్థలు నిర్వహించిన లక్కీ డ్రా లో విజేతగా నిలిచి స్మార్ట్ టీవీ బహుమతి అందుకుంది.ప్రతి సంవత్సరం శ్రీ చైతన్య ఐఐటి,నీట్ అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తారు. ఈ సంవత్సరం టాలెంట్ టెస్ట్ కు 12,519 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ఈ టెస్ట్ ను 2వ తేదీ ఆదివారం రోజున నిర్వహించారు. పరీక్ష పై అత్యంత ఆసక్తిని కనబరిచి ఉత్సాహంగా అత్యధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐఐటి,జేఈఈ, మెయిన్స్,నీట్,ఎప్ సెట్ శిక్షణతో కూడిన ఇంటర్మీడియట్ లో రాయితీలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తారు.టాలెంట్ పరీక్షకు హాజరైన విద్యార్థుల పేర్లతో ఆ విద్యాసంస్థ లక్కీ డ్రా నిర్వహించింది. ఈ లక్కీ డ్రా లో ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జీ. వర్షిణి ప్రథమ విజేతగా నిలిచింది.ఆమెకు ఈ లక్కీ డ్రా లో విలువైన ఎల్ఈడి టీవీని గెలుచుకున్నట్లు ప్రకటించి,బహుమతిని విద్యార్థిని వర్షిణి కి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి,డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్మోహన్ రెడ్డి, మునీందర్ అందజేశారు.వర్షిణి ని సోమవారం ఆమె చదువుతున్న పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

### విద్యార్థినిలకు బ్లాంకెట్లు పంపిణీ




కరీంనగర్ బ్యూరో, నవంబర్ 3( ప్రజాజ్యోతి): బీసీ వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందించిన ఉలెన్ బ్లాంకెట్లు 180 మంది బాలికలకు సోమవారం సాయంత్రం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలికాలం నేపథ్యంలో బిసి వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో బీసీ వసతి గృహాలకు 1950 ఉలెన్ బ్లాంకెట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందించారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆయాచోట్ల ఉన్న బీసీ వసతి గృహాల్లో సంక్షేమ అధికారులు విద్యార్థులకు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో బ్లాంకెట్లను పంపిణీ చేశామని తెలిపారు. వసతిగృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని విద్యార్థులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించామని అనిల్ ప్రకాష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహాల పై ప్రత్యేక దృష్టి పెట్టారని అత్యుత్తమ విద్య బోధనతో పాటు రుచికరమైన భోజనం అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతోపాటు వసతిగృహ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నామని అనిల్ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ ప్రకాష్ విద్యార్థులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే వసతిగృహ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యా బోధనతో పాటు భోజనము ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలికల కళాశాల వసతిగృహ సంక్షేమ అధికారి రజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి. మందుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలి

### ఎమ్మెల్యే చింతకుంట. విజయ రమణారావు.

కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 3 (ప్రజా జ్యోతి):రైతులకు పంట మార్పిడి. ఎరువుల. వాడకం తగ్గించటకు. రైతులకు అవగాహన కల్పించాలని. పెద్దపల్లి శాసనసభ్యుడు. చింతకుంట విజయరామనారావు. శాస్త్రవేత్తలకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ . మండలంలోని. కూనారం గ్రామంలో గల. రైతు భవనం ఆవరణలో సోమవారం రోజున. శ్రీ కొండ లక్ష్మణ్. తెలంగాణ. ఉద్యాన విశ్వవిద్యాలయం. కృషి. విజ్ఞాన కేంద్రం రామగిరి కిల. వ్యవసాయ అనుబంధ. శాఖల సహకారంతో. మండల స్థాయి. రైతు సదస్సును .సోమవారం రోజున. నిర్వహించారు. రైతులకు పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా. శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకుల పతి. డాక్టర్ దండ రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా వచ్చి. రైతులకు పంటలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం .ప్రధాన శాస్త్రవేత్త. ప్రోగ్రాం కోఆర్డినేటర్. డాక్టర్ ఏ. శ్రీనివాస్. మాజీ. ఎంపీపీ. గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్. రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వేణ. సదయ్య. సైంటిస్టులు. మాజీ ప్రజా ప్రతినిధులు. రైతులు. తదితరులు పాల్గొన్నారు.



## అభిమాని త్యాగాన్ని గుర్తించిన ప్రజానేత ఆది - మోటార్ సైకిల్ బహుమతి

- తన అభిమాని బాలయ్యకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సన్మానం - ఆశీస్సులు

-నాయకుడు గెలిచిన తర్వాత అభిమానిని మరువని ఆది - ఉదారతను చాటిన ఆది శీనన్న



వేములవాడ, నవంబర్ 03( ప్రజా జ్యోతి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామానికి చెందిన కదురు బాలయ్య జీవనం కూరగాయల బండి మీద ఆధారపడి సాగుతుంది. కానీ ఆయన హృదయంలో మాత్రం రాజకీయాలపై, ముఖ్యంగా తన అభిమాన నాయకుడు ఆది శ్రీనివాస్‌పై అపారమైన ప్రేమ ఉంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో బాలయ్య తన బండిని ప్రచార సాధనంగా మార్చి, "జననేత ఆది శ్రీనివాస్ గెలిపించండి" అంటూ మైక్‌తో తిరుగుతూ గ్రామాల చుట్టూ విస్తృత ప్రచారం చేశారు. ప్రజా ఆశీర్వాదంతో ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచి, ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా సేవలందిస్తున్నారు.ప్రజలతో ఎప్పుడూ మమేకంగా ఉండే ఆది శ్రీనివాస్ ఇటీవల నాంపల్లి సాలరామన్నపల్లిలోని బాలయ్య ఇంటికి వెళ్లి దంపతులను కలుసుకున్నారు. వారి త్యాగాన్ని గుర్తించి నూతన వస్త్రాలు అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన బండి పాడైపోయిందని బాలయ్య చెప్పగా, ప్రభుత్వ విప్ వెంటనే స్పందించి కొత్త టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్‌ను కొనిచ్చి సోమవారం ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ ఉదారత చూసి గ్రామస్తులు ఆది శ్రీనివాస్‌ను అభినందించారు."నాయకుడు గెలిచినప్పుడు అభిమానులను మరవకూడదని మరోసారి నిరూపించారు ఆది శ్రీనివాస్ " అని పలువురు స్థానికులు వ్యాఖ్యానించారు.

## యమపాశంగా సీఎస్పీ - జీడీకే కోల్ కారిడార్ రోడ్డు

- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు- దయనీయ స్థితిలో కోల్ కారిడార్ రోడ్
- ప్రమాదాల ముప్పులో కార్మికులు, వాహనదారులు
- రహదారినీ పునరుద్ధరించాలని డిమాండ్ చేసిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆర్జీ-3, ఏపీపీ ఉపాధ్యక్షుడు నాగెల్లి.సాంబయ్య




రామగిరి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) : రామగుండం కోల్ కారిడార్ రోడ్ మరమ్మత్తులేమీ లేక దయనీయ స్థితికి చేరి వాహనదారుల ప్రాణాలను తీస్తున్నా అధికారులు మాత్రం కళ్లుమూసి చూస్తున్నారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-3, ఏపీపీ ఉపాధ్యక్షుడు నాగెల్లి.సాంబయ్య తీవ్రంగా విమర్శించారు. సెంటినరీ కాలనీ నుండి పోతన కాలనీ మీదుగా గోదావరిఖని వరకు ఉన్న ఈ రహదారి పది సంవత్సరాల క్రితం నిర్మించబడినప్పటి నుంచి ఒక్కసారి కూడా డాంబర్ రెన్యువల్ చేయలేదని ఆర్జీ%-%3 అండ్ ఏపీపీ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య సోమవారం భద్రకావ సమావేశంలో తెలిపారు. ఈ రోడ్డుపై ప్రతిరోజూ వందలాది భారీ వాహనాలు, వేలాది ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు అడుగడుగునా గుంతలతో ప్రమాదకరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారికి అనుసంధానంగా మూడు ఓపెన్ కాస్ట్ గనులు, రెండు అండర్‌గ్రౌండ్ గనులు, రెండు సిహెచ్‌పీలు ఉండటంతో వేలాది కార్మికులు నిత్యం ఈ మార్గాన్నే ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇటీవల 11 ఇంక్లైన్ రోడ్డును మూసివేయడంతో మొత్తం రద్దీ ఈ రహదారిపైనే కేంద్రీకృతమైందని, అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. రోడ్డు ఇరువైపులా నాటిన చెట్లు విపరీతంగా పెరిగి రోడ్డుపైకి కొమ్మలు వచ్చి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని, ప్రమాదకరంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లు సైతం సరిచేయకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గత పదేళ్లలో ఈ రోడ్డుపై పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయని, వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారని ఆయన విచారం వ్యక్తం చేశారు. నిన్నటి రోజున జేవీటీయూ గేట్ సమీపంలో ఓసిపి-1 సిహెచ్‌పీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు రోడ్డుపై ఏర్పడిన గుంత కారణంగా వాహనం స్కిడ్ అయి అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు. ఆ కార్మికుడికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. వారి భవిష్యత్తు ఇప్పుడు ఏంటి? అని నాగేల్లి సాంబయ్య ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు సిఎస్ఆర్ ఫండ్ పేరుతో ఇతర పనులకు ఖర్చు చేస్తూ, కార్మికులు, ప్రజల ప్రాణాలకు సంబంధించి అత్యంత కీలకమైన ఈ రహదారి పునరుద్ధరణకు మాత్రం సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చూపుతున్నదన్నారు. అధికారులు వెంటనే స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా రహదారి మొత్తాన్ని బిటుమెన్‌తో పునరుద్ధరించాలని, రహదారి ఇరువైపుల చెట్ల కొమ్మలు, పిచ్చిమొక్కలను తొలగించాలని, స్పీడ్ బ్రేకర్లను సురక్షితంగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణ చర్యలు చేపట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు పింగిలి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, కేశవరావు, పాశం శ్రీనివాస్ రెడ్డి, రవిశంకర్, వివి గౌడ్, దాసరి మల్లేష్, పూర్ణాకర్, శ్రీకాంత్ రావు, సురేష్, సైండ్ల సత్యనారాయణ, క్రాంతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో రాజీకి ప్రాధాన్యం ఇవ్వాలి

– కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి : పుష్పలత



**వేములవాడ, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** ఈ నెల 15న జరగబోయే ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా వివాదాలను పరస్పర రాజీతో పరిష్కరించుకునే అవకాశం లభిస్తోందని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత తెలిపారు.వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు హాల్లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "రాజీ అనేది న్యాయం సాధించే రాజమార్గం. చిన్నచిన్న కేసులను న్యాయవాదులు, పోలీసులు గుర్తించి లోక్ అదాలత్‌లో పరిష్కరించేందుకు కృషి చేయాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి,అదనపు ఎస్పీ చంద్రయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, పట్టణ, రూరల్ సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, పలు పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటల వివరాలు సేకరిస్తున్న ఏఈఓ,రెవిన్యూ అధికారులు

రైతు భరోసా యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు



**చిగురుమామిడి నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు అన్ని గ్రామాల్లో సర్వే చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి మల్లేశం తెలిపారు. రైతు భరోసా యాప్ ద్వారా జిపిఎస్ తో అనుసంధానించబడిన క్షేత్రస్థాయి ఫోటోల ద్వారా పంట నష్టాన్ని ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.పంటలు నష్టపోయిన ప్రతి రైతు పంట క్షేత్రాలకు రెవెన్యూ,క్లస్టర్ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు వారి లాగిన్ లో సర్వే వివరాలు అప్లోడ్ చేస్తారని పేర్కొన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు వ్యవసాయ శాఖ అండగా ఉండి వారి పంట క్షేత్రాలకు వెళ్లి ఆన్లైన్లో వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపుతారని ఏవో మల్లేశం తెలిపారు.రైతులు నష్టపోయిన పంట వివరాలను ఆయా గ్రామాల క్లస్టర్ ఏఈఓ లకు సమాచారం అందించాలని వారు కోరారు.గ్రామాల్లోపంట పొలాల వద్ద సర్వేలు జరుగుతున్నాయని రైతులు గమనించాలని కోరారు.

# మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు



**ధర్మారం,నవంబర్ 3(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.తన స్వగ్రామం బొమ్మరెడ్డిపల్లె లో యువకులు కేకు తెప్పించి,తిరుపతి రెడ్డితో కేకు కట్ చేయించి,కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బాంబులు పేల్చి సంబరాలుజరిపారు.ప్రజ ప్రతినిధులు,అధికారులు,పాత్రికేయులు ప్రత్యక్షంగా,పరోక్షంగా తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.యువకులుశాలువాతోఘనంగాసన్మానించారు.పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ పేరుపేరునా అధ్యక్షులు తిరుపతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాసు కు పితృ వియోగం



**మంథని, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):** మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్ తండ్రి ఓడ్నాల చిన్న మల్లయ్య మృతి చెందారు. పద్మశాలి వీధికి చెందిన చిన్నమల్లయ్య మంథనిలో వస్త్ర వ్యాపారిగా పట్టణ వాసులతోపాటు పరిసర వాసులు వాసులకు సుపరిచితుడు. ఆయనకు నలుగురు కుమారులుగా శ్రీనివాస్ మేజర్ పంచాయతీ సర్పంచ్ గా, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ గా కొనసాగుతున్నాడు. చిన్న మల్లయ్య మృతి పట్ల మంత్రి శ్రీధర్ బాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు సైతం చిన్న మల్లయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, డైరెక్టర్ రావికంటి సతీష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకుల సురేందర్ రెడ్డి, ఉప్పట్ల శ్రీనివాస్ సంతోషిని, కుడుకుల కోటయ్య, మంథని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**కరీంనగర్ క్రైం, నవంబర్ 03,ప్రజాజ్యోతి:** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్లను సోమవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,సిఐ తెలిపిన వివరాల ప్రకారం గురువారం బొమ్మకల్ గ్రామ శివారు లోను వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గర్రెపల్లి గ్రామానికి చెందిన ఆవుల కుమార్,అన్నమల్ల శ్రీనివాస్ లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు అలాగే వారిని తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు,ఇసుక అక్రమ రవాణా చేస్తూ రెండవసారి సైతం పట్టుబడినట్లయితే ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తామని వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

# కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞల కొనసాగింపు

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం, నవంబర్ 03,ప్రజాజ్యోతి:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,అనుమతి లేని డ్రోన్ వినియోగం,అలాగేడీజే సౌండ్స్ వినియోగంపై ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇప్పటికే అమల్లో ఉన్న నిషేధాజ్ఞలనుమరో నెలపాటు పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు ఈ నెల 30 వరకు కొనసాగుతాయని తెలిపారు.ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

**డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు..** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ ల వినియోగం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని సీపీ తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్దకాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డీజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని సంబంధిత డివిజన్ ఏసీపీల అనుమతి పొందాలని సూచించారు.

# ఎంపీ నిధులతో బోరు ఏర్పాటు

**తంగళ్ళపల్లి నవంబర్ 3:(ప్రజా జ్యోతి):** తంగళ్లపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో మంజూరైన నిధులతో బోరు ఏర్పాటు చేశారు. గ్రామ అవసరాల నిమిత్తం బోర్, మోటర్ అవసరం ఉండగా కేంద్ర మంత్రికి విన్నవించిన వెంటనే ఎంపీ నిధుల నుండి మంజూరు చేసినట్లు తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వేన్నమనేని శ్రీధర్ రావు తెలిపారు. సోమవారం బోరు వేసే పనులను బీజేపీ నాయకులు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డితో కలిసి బోరు పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు, బీజేవైఎం జిల్లా సెక్రెటరీ చిందం నరేష్, మండల జనరల్ సెక్రటరీ రాజు, సందీప్, గ్రామ సీనియర్ నాయకులు ముత్యం, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.



# వృద్ధుని అదృశ్యంపై కేసు నమోదు

**కోనరావుపేట: నవంబర్.3(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన బద్దేపురి నారాయణ (80) మానసికంగా బాధపడుతున్నాడు. ఈ నెల 1 న ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో ఎంత వెతికిన ఆచూకీ లభించకపోవడంతో నారాయన కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నారాయణ గత శుక్రవారం 31న తన భార్య దేవవ్వ తో కలిసి రాత్రి భోజనం చేసి పడుకున్నాడు.నారాయణ ఇంట్లో నుండి వెళ్లిపోయేటప్పుడు తెలుపు రంగు షర్ట్, దోతీ ధరించాడు, ఎవరికైనా వ్యక్తి కనిపించినట్లయితే కోనరావుపేట పోలీస్ స్టేషన్ నం.8712656421 కు సమాచారం అందించాలని కోరారు.



# "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- నవంబర్ 17, న జరగబోయే చలో ఢిల్లీ కి సిద్ధంకండి**

**- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్**


**కోరుట్ల నవంబర్ 03 ప్రజాజ్యోతి:**ఈనెల 17న జరగబోయే చలో ఢిల్లీకి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి ఆయా గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఇన్చార్జులు మరియు అనుబంధాల సంఘాల నాయకులు ఢిల్లీ కార్యక్రమానికి సిద్ధం కావాలని జగిత్యాల జిల్లా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ కోరారు. అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు జస్టిస్ సి.జె.ఐ. గవాయ్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితుని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని చెట్టుపెల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగాన్ని ధిక్కరించి చట్టాలను లెక్కచేయకుండా మన పట్ల ఎవరు మనల్ని అవమానించిన మన మీద దాడి చేసిన వారిని చట్టం ముందు దోషిగా దోషులుగా నిలబెట్టే విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తి లేదని లక్ష్మణ్ స్పష్టం చేశారు. అలాగే ఈనెల 6, న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో నాలుగు జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని, ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా "పద్మశ్రీ" మందకృష్ణ మాదిగ హాజరవుతారని చెట్టు పెల్లి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ నెల 17,న"చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు, ఇన్చార్జులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, దళిత సంఘాల నాయకులు, "చలో ఢిల్లీ "కి సిద్ధం కావాలని చెట్టుపెల్లి లక్ష్మణ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగ సాయి నిఖిల్, గట్ల సాయిప్రసాద్, చిట్యాల రాజేష్, నర్సయ్య, వంక వినయ్, తెడ్డు రమేష్, బంగారు ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.



# చెరువు,కుంటలు
# కబ్జా రెచ్చిపోతున్న భూ బకాసురులు

**-చెరువు శిఖం భూములను మట్టితో నింపిన కానీ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**

**జగిత్యాల రూరల్,నవంబర్ 04 ప్రజాజ్యోతి:**జగిత్యాల మండలం పొలాస గ్రామం లోని దామెర కుంటను కొందరు కబ్జా దారులు కుంటను పూడుస్తూ కబ్జాకు గురి చేస్తున్నారు అని సోమవారం రోజున ప్రజావాణిలో అధికారులను కలిసి వినతిపత్రాన్ని సమర్పించిన గంగపుత్రులు ఇంత శికం భూములను మట్టి పోసి కబ్జా చేస్తున్న ఇలా జరుగుతున్న కానీ అధికారులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు కుంట కబ్జాకు గురి అవుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు దీంతో కొందరు భూకబ్జాదారులు, రియల్టర్లు చెరువులు, కుంటలు, నాలాలు పక్కనే భూములను కొనుగోలు చేయడం శిఖం భూమి ఎఫ్టిఎల్ లెవెల్ దాటి రాత్రికి రాత్రి మట్టి పోయడం జరుగుతుంది. ఈ విషయం లపై అధికారుల స్పందన మాత్రం కరువు అయ్యిందని పలువురు పేర్కొంటున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువును కబ్జాకు గురికాకుండా చూడాలని శిఖం భూమిలో మట్టి పోయకుండా చూడాలని గంగపుత్రులు,గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.


Prajavani Acknowledgement Receipt

# మంథని గోదావరిలో యువకుడి గల్లంతు నదిలో గాలించిన రాత్రి వరకు కానరాని ఆచూకీ



**మంథని, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):** మంథని గోదావరి నదిలో యువకుడు సోమవారం స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. మంథని పట్టణం లోని పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన రావికంటి సాయి కృష్ణ 30 అనే సాఫ్ట్వేర్ ఇంజనీర్ సోమవారం నదీ స్నానానికి వెళ్ళాడు ప్రవాహం ఎక్కువగా ప్రవాహంలో కొట్టుకు పోయాడు. దీంతో తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది పడవల సహాయంతో గోదావరి నదిలో పూర్తిస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు రెవెన్యూ సిబ్బంది సైతం అక్కడికి చేరుకొని సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. రాత్రి వరకు మూడు పడవల సహాయంతో రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టిన సాయి కృష్ణ ఆచూకీ లభించలేదు.

**మంత్రి శ్రీధర్ బాబు ప్రగాఢ సానుభూతి:**సాయి కృష్ణ గోదావరి నదిలో గల్లంతైన విషయం తెలిసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తక్షణ సహాయ చర్యలకు ఆదేశించారు. ఫోన్లో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ చేసి ధైర్యం కల్పించారు.

# రైతు ప్రభుత్వం అంటూనే రైతుల పొట్ట కొడుతోంది

**-తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి-జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**జగిత్యాల రూరల్, నవంబర్ 03,ప్రజాజ్యోతి:** జగిత్యాల మండలం తక్కళ్ళపల్లి లో ఐకేపి కొనుగోలు కేంద్రంను సందర్శించిన జెడ్పి తొలి ఛైర్ పర్సన్ వసంత సురేష్.పేరుకే ప్రారంభించడం జరిగిందని ధ్వజం. అరుగాలం శ్రమించి పండించిన పంట మొలకలు వచ్చిన కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోవడం విచారకరం.కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ ప్రభుత్వం.రైతు సంక్షేమం కాంక్షిస్తామన్నా కాంగ్రెస్ నేతలు, ప్రభుత్వం మాటలు నీటి మూటలయ్యాయి.రైతులకు సరిగా రుణమాఫీ చెయ్యలేదు, రైతు బంధు ఇవ్వలేదు.ఇస్తామన్న బోనస్ ను సైతం ఇప్పటికి రైతులకు అందించలేదు.అన్నం పెట్టిన రైతులే అధికారాన్ని కులగొట్టే పరిస్థితి ఏర్పడింది.రైతు గోసను ప్రభుత్వం కు అధికారులకు వివరించేందుకే కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన సందర్శిస్తున్నాం.నీళ్లు కరెంట్ ఇచ్చి పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసిన నాయకుడు కేసీఆర్.కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చెయ్యాలి.కమిషన్ ల మీదున్న శ్రద్ధ, కర్షకుల పై లేదు.కేసీఆర్ ఆనవాళ్ళు చెరిపివెయ్యడం నీ తరం కాదు.ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం.వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామి ఒక్కటీ నెరవేర్చలేదు.420 హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది.ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదు. ప్రజల కడుపు నింపే రైతుల కడుపు కొట్టకుండా వాళ్ళకైనా అండగా నిలవాలని కోరుతున్నాము. ప్రారంభించిన కొనుగోలు కేంద్రల్లో కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలి. ప్రారంభం కానీ చోట ప్రారంభం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి నాయకులు లింగన్న బద్దం రాజేశ్వర్ రెడ్డి సాగర్ మల్లేష్ నల్లాల శంకర్ దాసరి నాగేష్ గౌడ్ రాజాకొమురయ్య రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

**జగిత్యాల టౌన్, నవంబర్ 03,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారంరోజుధ్వజస్తంభ ప్రతిష్ట ఘనంగా జరిపించారు.త్రికుం దాత్మక యజ్ఞం, పూర్ణాహుతి, ఉమామహేశ్వర వ్రతం నిర్వహించారు.అనంతరం విచ్చేసిన భక్తులకు అతిథులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. ఎంతో వైభవంగా మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమాలు సోమవారం రోజు ముగిశాయి.ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి రత్నప్రభ,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఊటూరి నాగభూషణం, పల్లెర్ల శంకర్రావు, నరేందుల అమర్, గుంటి జగదీశ్వర్,కొత్తపల్లి



శ్రీనివాస్,ఊటూరిలక్ష్మీనరసింహారావు,ఊటూరి భాస్కర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలి**

**జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**

**పాలకుర్తి నవంబర్03/ ప్రజా జ్యోతి/** కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న తెలిపారు.సోమవారం నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు సమావేశం నిర్వహించారు. అనంతరం సోమన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తుందని, కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి రానున్న రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణం గా కార్మికులకు కనిస వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ను కార్మికులకు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. రానున్న రోజుల్లో అన్ని రంగాల కార్మికులందరూ భాగ్య సామ్యం కావాలని ఈనెల 7న జిల్లా కేంద్రంలో సిఐటియు నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి కుమార్, జి పరశురాములు, ఉప్పలయ్య, కరీం, యాదగిరి, సమ్మయ్య, సారయ్య, సందీప్, పుల్లయ్య, అబ్బాస్, రాజు, సోమయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు.